మహిళలపై ఎందుకంత ఆక్రోశం

ఉచిత బస్సు ప్రయాణంపై విమర్శలా..?

ప్రతిపక్షాలపై మంత్రి సీతక్క ఫైర్

05

www.aksharadarbar.com

బుధవారం 14, ఆగస్టు 2024

అక్షర దర్బార్

voice of the people

తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :163 | పేజీలు : 05 | వెల : 05

భళా కళాక్షేత్రం

- సకల సౌకర్యాలు, అత్యాధునిక హంగులతో నిర్మాణం
- సెప్టెంబర్ 9న కాళోజీ జయంతి రోజున ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు
- హాజరుకానున్న సీఎం రేవంత్‌రెడ్డి.. ఎమ్మెల్యే నాయిని పనుల పరిశీలన
- చారిత్రక ఓరుగల్లు నగరానికి తలమానికంగా కాళోజీ కళాక్షేత్రం
- రూ. 85 కోట్ల వ్యయంతో 4.5 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు

సాహిత్య, సాంస్కృతిక, చారిత్రక వైభవానికి ప్రతీకైన ఓరుగల్లు నుదిటిన 'కళా'తిలకం దిద్దినట్లుగా 'కాళోజీ కళాక్షేత్రం' నిలువబోతున్నది. చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయేలా రూ.85 కోట్లతో నిర్మితమవుతున్న ఈ భవనం నగరానికి తలమానికంగా మారబోతున్నది. ప్రజాకవి కాళోజీ నారాయణరావు పేరున అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపుదిద్దుకుంటున్న కాళోజీ కళాక్షేత్రం పనులు తుది దశకు చేరాయి. 2014 సెప్టెంబర్ 9న హనుమకొండ బాలసముద్రంలోని హయగ్రీవాచారి మైదానంలో కాళోజీ కళాక్షేత్రం నిర్మాణానికి పునాదిరాయి పడింది. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ లాంఛనంగా పనులకు శంకుస్థాపన చేశారు. 2022 అక్టోబర్ 22న పర్యాటకశాఖ నుంచి నిర్మాణ బాధ్యతను ప్రభుత్వం కుడా(కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ)కు బదిలీ చేసింది. మొత్తం రూ.85 కోట్ల అంచనాతో కళాక్షేత్రం పనులు ప్రారంభంకాగా, కుడా తొలుత రూ. 40 కోట్లు వెచ్చించింది. మిగతా రూ. 45 కోట్ల కోసం ప్రభుత్వానికి ప్రతిపాధనలు పంపగా, మిగతా రూ. 45 కోట్లు కొద్ది రోజుల క్రితం మంజూరయ్యాయి. దీంతో మిగిలిన పనులను యుద్ధ ప్రాతిపదికన కొనసాగిస్తున్నారు. కుడా చైర్మన్ వెంకట్రాంరెడ్డి, జీడబ్ల్యూఎంసీ కమిషనర్, కుడా వైస్ చైర్‌పర్సన్ అశ్వినీ తానాజీ వాఖడే, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పనులను వేగవంతం చేయించారు. సెప్టెంబర్ 9న కాళోజీ జయంతి సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా లాంఛనంగా ప్రారంభించేందుకు చకచకా ఏర్పాట్లు జరుగుతున్నాయి.

- అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి

02



రెడ్డిసాబ్ లిక్కర్ మాఫియాపై
కిక్కు మనరేం

- మత్తు వీడని సర్కారు ఆఫీసర్లు
- కాటారంలో యథేచ్ఛగా లిక్కర్ దందా
- బార్ అండ్ రెస్టారెంట్‌లను తలపిస్తున్న దాబాలు
- రెడ్డి సాబ్ లిక్కర్ మాఫియాపై ఇంటెలిజెన్స్ ఆరా

04

నకిలీ డిఫెన్స్

- లిక్కర్ బాటిళ్ల పట్టివేత
- 42 బాటిళ్లు స్వాధీనం

02

అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

భళా కళాక్షేత్రం

చారిత్రక ఓరుగల్లు నగరానికి తలమానికంగా కాళోజీ కళాక్షేత్రం

- రూ. 85 కోట్ల వ్యయంతో 4.5 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు
- సకల సౌకర్యాలు, అత్యాధునిక హంగులతో నిర్మాణం
- నాలుగు అంతస్థుల సువిశాల భవనంలో ఆడిటోరియం
- 1500 మంది కూర్చునే సామర్థ్యంతో కన్వెన్షన్ సెంటర్
- తుది దశకు చేరిన పనులు.. పర్యవేక్షిస్తున్న ఉన్నతాధికారులు
- సెప్టెంబర్ 9న కాళోజీ జయంతి రోజున ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు
- హాజరుకానున్న సీఎం రేవంత్‌రెడ్డి.. ఎమ్మెల్యే నాయిని పనుల పరిశీలన
- 2014న అప్పటి సీఎం కేసీఆర్ చేతుల మీదుగా పునాదిరాయి

అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి : సాహిత్య, సాంస్కృతిక, చారిత్రక వైభవానికి ప్రతీకైన ఓరుగల్లు నుదిటిన 'కళా'తిలకం దిద్దినట్లుగా 'కాళోజీ కళాక్షేత్రం' నిలువబోతున్నది. చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయేలా రూ.85 కోట్లతో నిర్మితమవుతున్న ఈ భవనం నగరానికి తలమానికంగా మారబోతున్నది. ప్రజాకవి కాళోజీ నారాయణరావు పేరున అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపుదిద్దుకుంటున్న కాళోజీ కళాక్షేత్రం పనులు తుది దశకు చేరాయి. 2014 సెప్టెంబర్ 9న హనుమకొండ బాలసముద్రంలోని హయగ్రీవాచారి మైదానంలో కాళోజీ కళాక్షేత్రం నిర్మాణానికి పునాదిరాయి పడింది. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ లాంఛనంగా పనులకు శంకుస్థాపన చేశారు. 2022 అక్టోబర్ 22న పర్యాటకశాఖ నుంచి నిర్మాణ బాధ్యతను ప్రభుత్వం కుడా(కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ)కు బదిలీ చేసింది. మొత్తం రూ.85 కోట్ల అంచనాతో కళాక్షేత్రం పనులు ప్రారంభంకాగా, కుడా తొలుత రూ. 40 కోట్లు వెచ్చించింది. మిగతా రూ. 45 కోట్ల కోసం ప్రభుత్వానికి ప్రతిపాధనలు పంపగా, మిగతా రూ. 45 కోట్లు కొద్ది రోజుల క్రితం మంజూరయ్యాయి. దీంతో మిగిలిన పనులను యుద్దప్రాతిపదికన కొనసాగిస్తున్నారు. కుడా చైర్మన్ వెంకట్రాంరెడ్డి, జీడబ్ల్యూఎంసీ కమిషనర్, కుడా వైస్ చైర్‌పర్సన్ అశ్వినీ తానాజీ వాఖడే, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పనులను వేగవంతం చేయించారు. సెప్టెంబర్ 9న కాళోజీ జయంతి సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి చేతులమీదుగా లాంఛనంగా ప్రారంభించేందుకు చకచకా ఏర్పాట్లు జరుగుతున్నాయి.

– 4.5 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో..

బాలసముద్రం ప్రెస్‌క్లబ్ సమీపంలో 4.5 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో 12,990 చదరపు మీటర్ల వైశాల్యంతో కాళోజీ కళాక్షేత్రం రూపుదిద్దుకుంటోంది. 102.3 చదరపు గజాల వెడల్పు, 29 చదరపు గజాల పొడవు గల భారీ వేదిక కలిగి ఉంది. 1500 మంది కూర్చునే సామర్థ్యంతో మూడు ఎకరాల స్థలంలో అత్యాధునిక ఆడిటోరియంతో కూడిన కన్వెన్షన్ సెంటర్ నిర్మించారు. దేశ, విదేశాల్లో నిర్మించిన పలు భవనాల నమూనాలను సేకరించి, వాటిలో అత్యుత్తమమైన దానిని ఎంపిక చేసి కళాక్షేత్రం నిర్మిస్తున్నారు. నాలుగు అంతస్తులుగా (జీ ప్లస్ 4) నిర్మిస్తున్న ఈ కళాక్షేత్రం మొదటి దశలో భవనం సూపర్ స్ట్రక్చర్, రెండో దశలో ఇంటీరియర్, మెకానికల్, ఎలక్ట్రికల్ పనులు, మూడో దశలో ల్యాండ్ స్కేపింగ్, పాథ్ వే, పార్కింగ్ ఇతరత్రా పనులు చేపట్టారు. కళాక్షేత్రం మొదటి అంతస్తులో బేస్‌మెంట్, గ్రౌండ్ ఫ్లోర్‌ల్లో ఆర్ట్ గ్యాలరీ, ఆడిటోరియం, రిహార్సల్స్ రూం, గ్రీన్ రూం, లాబీ, ఆర్టియం, ప్రీ ఫంక్షన్ ఏరియా, ఆఫీసు గదులు, పుడ్ కౌంటర్, స్టోర్ రూమ్స్, వాష్ రూమ్స్ ఏర్పాటు చేశారు. రెండో అంతస్తులో గ్రంథాలయం, ఆఫీసు, స్టోర్స్, లాబీ, వాష్ రూములు, మూడు, నాలుగో అంతస్తుల్లో ప్రీ ఫంక్షన్ లాబీ, బాల్కనీ, టెర్రస్, క్యాట్‌వాక్ లాబీ ఏర్పాటు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాల కోసం ప్రజలు భవనాన్ని అద్దెకు తీసుకోవచ్చు.

నిర్మాణంలో మార్పులు చేసిన కేసీఆర్..

కాళోజీ కళాక్షేత్రాన్ని మొదట రూ.15 కోట్లతో ఎకరంలోనే నిర్మించేలా అధికారులు ప్రతిపాదనలు తయారు చేశారు. ఆ మేరకు శంకుస్థాపన కార్యక్రమాన్ని పూర్తి చేశారు. సాంస్కృతిక, సాహిత్య రంగాల్లో వరంగల్‌కు ఉన్న ప్రత్యేకతను దృష్టిలో పెట్టుకుని నాటి సీఎం కేసీఆర్ కళా క్షేత్రం నిర్మాణంలో మార్పులు చేశారు. నగరంలో ప్రధాన రహదారి పక్కనే 4.25 ఎకరాల్లో నాలుగు అంతస్తులతో కాళోజీ కళా క్షేత్రం నిర్మించాలని నిర్ణయించారు. వరంగల్ నగరానికి సాంస్కృతిక శోభను పెంచేలా, నగరం ఒక సాంస్కృతిక కేంద్రంగా స్పష్టమయ్యేలా భవనం డిజైన్ మార్చారు. అనంతరం నిధుల కొరత, ఇతరత్రా కారణాలతో కొంతకాలం పాటు పనులు నిలిచిపోయాయి. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కాళోజీ కళాక్షేత్రంపై ప్రత్యేక దృష్టి సారించింది. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పలుమార్లు కాళోజీ కళాక్షేత్రాన్ని సందర్శించి పనులను పరిశీలించారు. మిగిలిన పనులు పూర్తి కావడానికి నిధుల అవసరాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఈ క్రమంలో రూ.45 కోట్ల నిధులు మంజూరు కావడంతో పనుల్లో వేగం పెరిగింది. తాజాగా మంగళవారం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అధికారులతో కలిసి కాళోజి కళాక్షేత్రాన్ని సందర్శించి క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించారు. అవాంతరాలు అధిగమించి సుదీర్ఘంగా పదేండ్ల కాలంపాటు నిర్మితమైన కాళోజీ కళాక్షేత్రం ఎట్టకేలకు ప్రజలు అందుబాటులోకి రాబోతుంది. దీంతో కాళోజీ అభిమానులు, నగరవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నకిలీ డిఫెన్స్

- లిక్కర్ బాటిళ్ల పట్టివేత
- 42 బాటిళ్లు స్వాధీనం

అక్షర దర్బార్, హైదరాబాద్: డిఫెన్స్ బాటిళ్లలో నకిలీ మద్యం నింపి అమ్మకాలు చేపట్టే ప్రయత్నాలను ఎక్సైజ్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ పోలీసులు భగ్నం చేశారు. కర్ణాటక రాష్ట్రంలోని బీదర్ ప్రాంతానికి చెందిన ఇద్దరు వ్యక్తులు డిఫెన్స్ బాటిళ్లను పోగుచేసి వాటిలో తక్కువ క్వాలిటీ కలిగిన మద్యాన్ని నింపారు. ఎవరికి అనుమానం కలగకుండా డిఫెన్స్ మద్యం బాటిళ్లలాగా తయారుచేసి తెలంగాణలో అమ్మటానికి బీదర్ నుంచి మెదక్ జిల్లా జహీరాబాద్ కు వచ్చారు. సమాచారం అందుకున్న ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు నకిలీ డిఫెన్స్ బాటిళ్లను పట్టుకున్నారు. బీదర్– మెదక్ రహదారిలోని జహీరాబాద్ ప్రాంతంలో ఒక వాహనంలో మద్యం బాటిళ్లను తీసుకొచ్చి అమ్మటానికి ప్రయత్నిస్తుండగా ఎక్సైజ్ పోలీసులు గుర్తించారు. బీదర్ కు చెందిన అంబుదాస్, అభిషేక్ అనే ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా అసలు విషయం బయటపడింది. చాలా చోట్ల డిఫెన్స్ బాటిళ్లను జమచేసి వాటిలో నకిలీ మద్యం నింపి అమ్మకాలు జరిపి సొమ్ము చేసుకోవడానికి ఈ ప్రయత్నాలు చేశామని నిందితులు అంగీకరించారు. నకిలీ మద్యం బాటిళ్లు, వాహనం విలువ రూ.11 లక్షల మేరకు ఉంటుందని అంచనా వేశారు.

మక్కలకు క్వింటా రూ.2,805

రికార్డ్ స్థాయిలో పలికిన ధర

అక్షర దర్బార్, ఎనుమాముల మార్కెట్: వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ లో బుధవారం మక్కలకు రికార్డ్ స్థాయిలో ధర పలికింది. క్వింటాకు ధర రూ.2,805 పలికినట్లు మార్కెట్ అధికారులు వెల్లడించారు. ఈ మార్కెట్ లో ఇప్పటివరకు మక్కలకు ఇదే రికార్డ్ ధర కావటం విశేషం. మంగళవారం సంగెం మండలం కొత్తగూడెం గ్రామానికి చెందిన రైతు తోట దేవరాజు 257 బస్తాల బస్తాల మొక్కలను ఈ మార్కెట్ కు తీసుకురాగా వ్యాపారులు క్వింటాకు రూ.2,765 చెల్లించి కొనుగోలు చేశారు. గత జూలై 18న ఈ మార్కెట్ లో మక్కలకు క్వింటా ధర రూ.2,780 పలికింది. బుధవారం పలికిన ధర ఆల్ టైం రికార్డుగా వ్యాపారులు తెలిపారు.

కలెక్టర్‌ను కలిసిన ఎంపీ కడియం కావ్య

హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు కావ్య పూలమొక్కను అందజేశారు. జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు, కేంద్రం నుండి రావాల్సిన నిధులతోపాటు జిల్లా అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై కలెక్టర్‌తో ఎంపీ చర్చించారు. – హన్మకొండ, అక్షరదర్బార్

:

కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాలకు సమన్యాయం

అక్షర దర్బార్, రేగొండ : కాంగ్రెస్ ప్రజా పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. బుధవారం రేగొండ మండల కేంద్రంలోని ఎస్ ఎస్ అగ్రీ మాల్ వద్ద జిల్లా వ్యవసాయ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దేనిని, రైతులకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు. అనంతరం మండలంలోని కొడవటంచ శ్రీ లక్ష్మీనర సింహాస్వామి ఆలయానికి కాంగ్రెస్ నాయకులతో వెళ్లి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాకర్లపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న పోచమ్మ తల్లి విగ్రహ పునప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని అమ్మ వారికి పూజలు చేశారు. కాకర్లపల్లె నుండి పొనగల్లు గ్రామం వరకు ఆర్ అండ్ బి రోడ్డు రూ.1.50 లక్షలతో బీటీ రోడ్డుకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో రేగొండ మండల అధ్యక్షుడు ఇప్ప కాయల నరసయ్య, జిల్లా వ్యవసాయ కమిటీ చైర్మన్ గూటోజు కిష్టయ్య, నాయకులు ఎస్ ఎస్ ఆర్ సంపత్ రావు, సాంబారి సమ్మ రావు, మేకల బిక్షపతి, జిల్లా వ్యవసాయశాఖ అధికారులు, ఎమ్మ ర్వో శ్వేత, వివిధ కమిటీల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హామీలన్నీ అమలుచేస్తాం..

అక్షరదర్బార్, భూపాలపల్లి: ఉద్యోగులకు ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలు పరిష్క రిస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారిలో నిర్మించిన గెజిటెట్ అధికారుల కమ్యూనిటీ భవనం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. గెజిటెడ్ అధికారులు కమ్యూనిటీ భవనం నిర్మించుకోవడం చాలా సంతోషమ న్నారు. భవనం పూర్తి చేస్తేనే ఫలితం ఉంటుందని అన్నారు. కొడవటన్చ ఆర్చి నుండి చల్లగరిగె వరకు రహదారి నిర్మా ణానికి రూ. 90 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. దేవాలయం అభివృ ద్ధికి 12 కోట్ల 15 లక్షల మంజూరు చేసినట్లు తెలిపారు. 3వ విడతలో రాష్ట్ర వ్యాప్తంగా 18 వేల కోట్ల రైతు రుణ మాఫీ చేస్తున్నామని అన్నారు. 171 సర్వే నంబర్లో 774 ఎకరాలు అటవీభూమిని తీసుకుని అటవీ శాఖకు వేరే చోట భూమి ఇప్పించి అభివృద్ధి చేయాలని సీఎంను కోరినట్లు తెలిపారు. ఉద్యోగులు ప్రభుత్వా నికి తోడుగా అండగా నిలవాలని అన్నారు. గెజిటెడ్ కమ్యూనిటీ భవన నిర్మాణం పూర్తికి అవసరమైన నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కలెక్టర్ రాహుల్ శర్మ, గెజిటెడ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఏబీవీపీ విద్యార్థి ఆధ్వర్యంలో తిరంగా యాత్ర

భూపాలపల్లి, అక్షరదర్బార్ : స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరిం చుకొని భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఏబీవీపీ విద్యార్థి ఆధ్వర్యంలో 500 మీటర్ల జాతీయ జెండాతో హర్ తీరంగా యాత్ర నిర్వహించారు. 500 మీటర్ల జాతీయ జెండాతో హనుమాన్ దేవాలయం నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్కరూ దేశభక్తిని చాటాలని వక్తలు పిలుపునిచ్చారు.

మానవ రహిత సబ్ స్టేషన్లు ప్రారంభం

ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి

హన్మకొండ, అక్షరదర్బార్ : నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్లో పూర్తి సాంకేతికతను ఉపయోగిస్తూ మానవ రహిత సబ్ స్టేషన్లను నక్కలగుట్ట, వరంగల్లో ప్రారంభించామని సంస్థ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి తెలిపారు. ఈ రెండు సబ్ స్టేషన్లు నేటి నుండి మానవర హిత సేవలు అందిస్తాయని తెలిపారు. ఈ సబ్ స్టేషన్ల వల్ల మానవ తప్పిదాలను నియంత్రించవచ్చని, భద్రత కూడా పెరుగుతుందని అన్నారు. బ్రేక్ డౌన్ అయిన వెంటనే సంబంధిత అసిస్టెంట్ ఇంజినీర్కు సమాచారం అందుతుం దని తెలిపారు. తద్వారా వినియోగదారులకు మెరుగైన సేవలు యుద్ధప్రాతిపదికన అందించడానికి వీలవుతుందని చెప్పారు. మారుతున్న కాలానికి అనుగుణంగా టెక్నాలజీని అందిపుచ్చుకుంటూ వినియోగదారులకు మరింత నాణ్యమైన, మెరుగైన సేవలు అందించడానికి, అంతరాయా లను కనిష్టస్థాయికి తీసుకురావడానికి కృషి చేస్తున్నామని సీఎండీ పేర్కొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్లో 35 మందికి జరిమానా

వరంగల్, అక్షరదర్బార్ : వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో లైసెన్స్ లేకుండా వాహనం నడిపి పట్టుబడిన నలుగురు వాహనదారులకు వరంగల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గుర్రపు వీరస్వామి రూ. 5 వేల జరిమానా విధిం చినట్లు వరంగల్ ట్రాఫిక్ సీఐ కె రామకృష్ణ తెలిపారు. అంతే కాకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన 35 మందికి రూ.47వేల జరిమానా విధించినట్లు సీఐ తెలిపారు.

మల్లికార్జున్ ఔదార్యం

అక్షర దర్బార్, కాటారం : కాటారం గ్రామానికి చెందిన పంతకాని మల్లిఖార్జున్ తన జన్మదినం వేళ సహృదయం చాటుకున్నాడు. అందరిలా జన్మదిన వేడుకలు జరుపుకో కుండా సహృదయమైన మనసుతో అందరికీ ఉపయోగప డేలా బర్త్డే పార్టీ ఇచ్చాడు. గ్రామంలోని గంటగూడెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు, పలకలు పంపిణీ చేసి ఆనందాన్ని పంచుకున్నాడు. కార్యక్రమంలో స్వయంకృషి స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ కొట్టె సతీష్, సభ్యులు మనోహర్, సందీప్, సుమన్, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన
వైద్య సేవలు అందించాలి

అక్షర దర్బార్, భూపాలపల్లి: రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వైద్యులను ఆదేశించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. క్యాజువాలిటీ, బ్లడ్ బ్యాంక్, ప్రసూతి వార్డు, లేబర్ రూమ్, ప్లేట్ లెట్ మిషన్, ఐసీయు, జనరల్ వార్డు లను పరిశీలించి వైద్య సేవలకు వచ్చిన పలువురితో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లు అందుబాటులో ఉండాలని, రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నవీన్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

గవర్నర్‌ను కలిసిన
రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు

అక్షర దర్బార్, భూపాలపల్లి: తెలంగాణ గవర్నర్, రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు జిష్ణు దేవ్ వర్మను బుధవారం రాజ్ భవన్ లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ కె. శ్రీనివాస్, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈవీ శ్రీనివాస్ రావు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. భూపాలపల్లి రెడ్ క్రాస్ సేవా కార్యక్రమాలు గురించి వివరించారు. కార్యక్రమంలో గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ అజయ్ మిశ్రా (ఐఎఎస్ రిటైర్డ్), వివిధ జిల్లాల చైర్మన్లు, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణానికి ఆర్థికసాయం

అక్షర దర్బార్, కేసముద్రం: కేసముద్రం మండలం సబ్ స్టేషన్ తండాలో నిరుపేద కుటుంబానికి చెందిన గుగులోత్ సురేష్ యమున దంపతుల ఇంటి నిర్మాణానికి తండాకు చెందిన యువ నాయకుడు బాధావత్ పవన్ కళ్యాణ్ రూ.25వేల ఆర్థిక సహాయాన్ని బుధవారం అందజేశారు. కూలీ పనులు చేసుకుంటూ జీవించే సురేష్ యమున దంపతులకు రూ.25వేల విలువైన రేకులు, సిమెంటు స్తంభాలు, సిమెంటు, కంకర, ఇసుకను సొంత ఖర్చులతో కొనుగోలు చేసి అందజేశారు. కార్యక్రమంలో గుగులోత్ వీరన్న, రాజశేఖర్, వాంకుడోత్ చక్రు, ఉబ్బపల్లి కృష్ణ, భూక్య వీరు, గుగులోత్ నరేష్, బాలు, నరేష్, శరత్, భూక్య వీరు పాల్గొన్నారు.

రెడ్డిసాబ్ లిక్కర్ మాఫియాపై
కిక్కు మనరేం!

కాటారంలో యథేచ్ఛగా లిక్కర్ దందా
బార్ అండ్ రెస్టారెంట్‌లను తలపిస్తున్న దాబాలు
లిక్కర్ మాఫియాపై ఇంటెలిజెన్స్ ఆరా

అక్షర దర్బార్, కాటారం : హన్మకొండ ప్రాంతంలో నివాసముంటున్న రెడ్డి సాబ్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో తన అక్రమ లిక్కర్ మాఫియా సామ్రాజ్యాన్ని క్రమంక్రమంగా స్థాపించుకుంటున్నాడు. కాటారం సబ్‌డివిజన్‌లోని వైన్స్‌లను సిండికేట్‌గా మార్చి అక్రమ లిక్కర్ దందాను షురూ చేయడమే కాకుండా అన్నీ తానై చూసుకుంటున్నాడు. ఎంతలా అంటే పట్టించుకోవాల్సిన సంబంధిత ఎక్సైజ్,లా అండ్ ఆర్డర్ అధికారులను లిక్కర్ మాఫియా ఇస్తున్న కిక్కు నుండి తేరుకోలేనంతగా రెడ్డిసాబ్ దగ్గరుండి మరీ చూసుకుంటున్నాడు. ఇక కిక్కు నుండి తేరుకోలేని సంబంధిత అధికారుల మాట అటుంచితే , కళ్లముందే జరుగుతున్న లిక్కర్ మాఫియాను ప్రశ్నించాల్సిన ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు, మీడియా ప్రతినిధులు సైతం మౌనంగా ఉంటూ వ్యవహరిస్తున్న తీరు మండలంలో చర్చనీయాంశంగా మారుతున్నది. ఇంతలా మండలంలో లిక్కర్ మాఫియాను ఒంటిచేత్తో నడిపిస్తున్న రెడ్డి సాబ్ తనకు కాదేది అనర్హమంటూ సవాల్ విసురుతుండగా ఏంచేయలేని దీనస్థితిలో ప్రజలు మిన్నకుండిపోతున్నారు. ఇదే అదనుగా భావిస్తున్న బెల్ట్‌షాపు నిర్వాహకులు బెల్ట్‌షాపు మాటున గడుంబాను సైతం విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇంత జరుగుతున్నా రెడ్డిసాబ్ లిక్కర్ మాఫియాపై అధికారులు కిక్కు మనరేం అంటూ ప్రజానీకం ముక్కున వేలేసుకుంటున్నారు.

రెస్టారెంట్లను తలపిస్తున్న దాబాలు

కాటారం మండలంలో దాబాలు బార్ అండ్ రెస్టారెంట్లుగా విరాజిల్లుతున్నాయి. అర్ధరాత్రుల వరకు బాజాప్త దాబాల్లోనే సిట్టింగ్ ఏర్పాటు చేసి దాబాలను నడుపుతుండగా సంబంధిత పోలీస్, ఎక్సైజ్ అధికారులు మౌనం వహిస్తున్న తీరుపై విమర్శలు వినిపిస్తున్నాయి. దాబాల్లో పుడ్ తప్పా లిక్కర్‌కు అనుమతులు లేకపోగా సదరు సంబంధిత అధికారుల అండదండలతో దాబాల్లో మద్యం ఏరులై పారుతోందని చర్చించుకుంటున్నారు. అధిక విక్రయాలకు మద్యాన్ని విక్రయిస్తూ దాబా నిర్వాహకులు సొమ్ము చేసుకుంటుండగా అధికారులు మాత్రం సైలెంట్‌గానే ఉండటంమేంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కాటారంలోని ఓ దాబాను ప్రజా నివాసాల్లోనే నిర్వహిస్తుండగా మందు బాబులు తాగిన మైకంలో ఇళ్లముందే మూత్రవిసర్జన చేస్తూ మహిళలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. దీంతో విసిగి వేసారిన పొరుగు ఇళ్ల ప్రజలు దాబా వ్యవహారాన్ని చాలాసార్లు అధికారులతో మొరపెట్టకున్నప్పటికీ ఫలితం లేకపోవడంతో ఏంచేయలేని పరిస్థితి నెలకొన్నది. ఇలా రెడ్డిసాబ్ ,సంబంధిత శాఖల అధికారులు, దాబా, బెల్ట్‌షాపుల నిర్వాహకుల సంయుక్త అంగీకారాలతో తమ వ్యాపారాలను యథేచ్ఛంగానే నడిపించుకుంటుండగా మౌనంగా చూడడం కాటారం ప్రజల వంతు అయ్యింది.

ఇంటెలిజెన్స్ ఆరా..!!

కాటారలో ఏటీఎం (ఎనీ టైం మద్యం),రెడ్డిసాబ్ లిక్కర్ మాఫియాకు ఫుల్ ప్రొటెక్షన్ అంటూ అక్షర దర్బార్ పత్రికలో వస్తున్న వరుస కథనాలపై ఇంటెలిజెన్స్ డిపార్ట్‌మెంట్ ఆరా తీస్తున్నారు. వరుస కథనాలపై విచారణ జరుపుతున్న స్థానిక ఇంటెలిజెన్స్ అధికారులు లిక్కర్ మాఫియా, నడిపిస్తున్న రెడ్డిసాబ్ వ్యవహారాన్ని ఉన్నతాధికారుల దృష్టికి చేర్చినట్లు సమాచారం. లిక్కర్ మాఫియా విషయంలో సంబంధిత ఎక్సైజ్, పోలీస్ శాఖల అధికారులపై వస్తున్న ఆరోపణలపై సైతం నిఘా ఉంచి ఎప్పటికప్పుడూ ఉన్నతాధికారులకు తెలియపరుస్తున్నట్లు తెలుస్తోంది. కాటారంలోని బెల్ట్‌షాపులు, దాబాల వివరాలను కూపీ లాగుతూ మద్యం అధిక విక్రయాలపై సహకరిస్తున్న అధికారుల వివరాలను సైతం ఇంటెలిజెన్స్ ఉన్నతాధికారులకు తెలియజేస్తున్నట్లు సమాచారం. లిక్కర్ మాఫియా పట్ల ఇంటెలిజెన్స్ శాఖ వ్యవహరిస్తున్న తీరుపై ప్రజలు ప్రశంసలు కురిపిస్తుండగా త్వరలోనే చర్యలు ఉంటాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

సిబ్బంది సంక్షేమంపై దృష్టి

అక్షర దర్బార్, హనుమకొండ: నిరంతరం విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది సంక్షేమం పట్ల ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని నూతన భవనంలో ఏర్పాటు చేసిన తెలంగాణ పోలీస్ వెల్ఫేర్ కన్స్యూమర్ స్టోర్స్‌ను బుధవారం ప్రారంభించారు.

గ్రాండ్ వెల్‌కం..

- విదేశీ పర్యటన ముగించుకొని రాష్ట్రానికి చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బృందం
- ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ నేతలు, పార్టీ శ్రేణులు
- 19 కంపెనీలతో ప్రభుత్వం ఒప్పందాలు..
- సుమారు రూ. 31 వేల 532 కోట్ల పెట్టుబడులు..

హైదరాబాద్, అక్షరదర్బార్ : విదేశీ పర్యటన ముగించుకుని సీఎం రేవంత్‌రెడ్డి బృందం హైదరాబాద్ చేరుకుంది. బుధవారం ఉదయం శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న సీఎం రేవంత్ బృందానికి పలువురు ఎంపీలు, ఎమ్మె ల్యేలు, కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. ముఖ్యమంత్రితోపాటు, మంత్రి శ్రీధర్‌బాబు, పలువురు అధికారులు ఈనెల 3 నుంచి అమెరికా, దక్షిణకొరియాలో పర్యటించారు. మొత్తం 11 రోజులపాటు రాష్టానికి పెట్టుబడులే లక్ష్యంగా ఆయా దేశాల్లో వివిధ సంస్థల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించారు. పర్యటనలో భాగంగా 50కి పైగా సమావేశాలు, 3 రౌండ్ టేబుల్ మీటింగ్‌లు నిర్వహించి పలు కంపెనీలను క్షేత్ర స్థాయిలో సీఎం రేవంత్ రెడ్డి సందర్శించారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు వివిధ రంగాల్లో పేరొందిన భారీ కంపెనీలు ముందుకు వచ్చాయి. మొత్తం 19 కంపెనీలతో తెలంగాణ ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుంది. రేవంత్ తన పర్యటనలో సుమారు రూ. 31 వేల 532 కోట్ల పెట్టుబడులను ఆకర్షించేలా రేవంత్ బృందం కృషిచేసింది.

ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వాహకుడిపై కేసు

- టాస్క్ ఫోర్స్, కేయూ పోలీసుల దాడులు
- రూ. 32 లక్షల నగదుతోపాటు మూడు సెల్ ఫోన్లు, ల్యాప్‌టాప్ స్వాధీనం
- నిందితుడు మాడిశెట్టి ప్రసాద్‌కు రిమాండ్
- హన్మకొండ గోపాల్‌పూర్‌లో ఘటన

హన్మకొండ, అక్షరదర్బార్ : ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడుతున్న నిర్వాహకుడిపై కేయూసీ పోలీసులు కేసు నమోదుచేశారు. సుమారు రూ. 32 లక్షల నగదుతోపాటు మూడు సెల్ ఫోన్లు, ఒక ల్యాప్‌టాప్ స్వాధీనంచేసుకున్నారు. హన్మకొండ గోపాల్‌పూర్‌లోని తన ఇంటి దగ్గర మాడిశెట్టి ప్రసాద్ అక్రమంగా ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నాడనే సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్, కేయూ పోలీసులు బుధవారం సంయుక్తంగా దాడులు నిర్వహించారు. క్రికెట్ లో గెలిచే మ్యాచ్‌పై బెట్టింగ్ కాయడం వల్ల ఎక్కువ డబ్బు సంపాదించవచ్చని అమాయక ప్రజలని నమ్మి ంచి మోసం చేస్తూ వారి నుండి డబ్బులను వసూల్ చేస్తున్నాడు. తనకు చెందిన 12 బాంక్ అకౌంట్లకు ఫోన్ పే, గూగుల్ పే ద్వారా తీసుకుంటున్నాడు. ఈ క్రమంలో ప్రస్తుతం ఇంగ్లాండ్‌లో నడుస్తున్న క్రికెట్ మాచ్ పై వెబ్ సైట్‌లో ఆన్లైన్ బెట్టింగ్ నిర్వహిస్తుండగా పట్టుబడ్డాడు. నిందితుడిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. ఈ దాడుల్లో టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్, ఇన్ స్పెక్టర్ ఎల్ పవన్ కుమార్, కేయూసీ పోలీసులు పాల్గొన్నారు.

రేపే మూడో విడత రుణమాఫీ..

- వైరాలో ప్రారంభిచనున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- 14 లక్షల మందికి రూ. 2 లక్షల వరకు మాఫీ..
- అన్నదాతల్లో హర్షాతిరేకాలు

హైదరాబాద్, అక్షరదర్బార్ : మూడో విడత రైతు రుణమాఫీకి ముహుర్తం ఖరారైంది. ఇప్పటికే రెండు విడతల్లో రైతుల రుణాలను తెలంగాణ ప్రభుత్వం మాఫీ చేసింది. మొదటి విడతలో 11 లక్షల మందికి, రెండో విడతలో ఆరున్నర లక్షల మందికి రుణమాఫీ చేశారు. తాజాగా 2 లక్షల్లోపు రుణాలను మాఫీ చేయనున్నారు. చివరి విడత రుణమాఫీని స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రేపు (గురువారం) ఖమ్మ ం జిల్లా వైరాలో సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. దాదాపు 14 లక్షల మంది రైతుల ఖాతాల్లో నిధులు జమ చేయనున్నారు. హైదరాబాద్‌లో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ముగిసిన తర్వాత సీఎం నేరుగా వైరాకు వెళ్తారు. ఖమ్మ ంలో సీతారామ ప్రాజెక్టు ప్రారంభోత్సవం తర్వాత జరిగే బహిరంగ సభలో రుణమాఫీ నిధులు విడుదల చేయనున్నారు. తెలంగాణలో అధికారంలోకి వస్తే రూ.2 లక్షల్లోపు రైతు రుణాలను మాఫీ చేస్తామని 2024 మే6న వరంగల్ ఆర్ట్స్ కాలేజీలో వరంగల్ రైతు డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. ఈ మేరకు ఇప్పటికే రూ.లక్ష రుణాన్ని మాఫీ చేశారు. తెలంగాణలో 11,34,412 మందికి రూ.6034 కోట్లను ఇప్పటికే చెల్లించారు. రెండో విడతలో 6,40,223 మందికి రూ. 6190 కోట్లను విడుదల చేశారు. ఆగస్టు 15తో రూ.2 లక్షలోపు రుణాల మాఫీని పూర్తి చేయనున్నారు. దీంతో రుణమాఫీలో కీలక ఘట్టం ముగియనుంది. కాగా, మూడో విడత రుణ మాఫీ నిధులు రేపు విడుదల కానుండంతో అన్నదాతల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా రైతులు సంబురాల్లో మునిగి తేలుతున్నారు.

యోగికి ఎమ్మెల్యే నాయిని నివాళి

హన్మకొండ, అక్షరదర్బార్ : ఇటీవల మరణించిన పాత్రికేయుడు గొట్టిముక్కల యుగేందర్ రెడ్డి (యోగి), ఆయన కుమార్తె ఆద్యరెడ్డికి వరంగల్ పశ్చిమ ఎమ్మె ల్యే నాయిని రాజేందర్ రెడ్డి నివాళులర్పించారు. బుధవారం హనుమకొండ ప్రెస్ క్లబ్ లో చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్దాంజలి ఘటించారు. ఎంతో అన్యోన్యంగా ఉంటూ, పాత్రికేయ వృత్తిలో ఉత్తమ ప్రతిభ కనబర్చే యోగి అకాల మరణం చాలా బాధాకరం అన్నారు. భవిష్యత్‌లో యోగి కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారపు సదయ్య, జర్నలిస్టులు ఉన్నారు.

మహిళలపై ఎందుకంత ఆక్రోశం

- ఉచిత బస్సు ప్రయాణంపై విమర్శలా..?
- ప్రతిపక్షాలపై మంత్రి సీతక్క ఫైర్

హైదరాబాద్, అక్షరదర్బార్ : రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తే దానిపై దుష్ప్రచారం చేస్తున్నారని మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలకు మహిళలంటే ఎందుకు ఆక్రోశం అని ప్రశ్నించారు. బుధవారం రంగారెడ్డి జిల్లా ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన స్త్రీనిధి సర్వసభ్య సమావేశానికి మంత్రి సీతక్క హాజరై మాట్లాడారు. బస్సులో మహిళలు ఎల్లిపాయలు ఒలిచారని, అల్లికలు చేసుకుంటున్నారని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం దుర్వినియోగమైందన్న విమర్శలను ఆమె తిప్పికొట్టారు. దూర ప్రాంతాలకు ప్రయాణిస్తున్న క్రమంలో బస్సులో ఖాళీగా కూర్చొని టైం ఎందుకు వేస్ట్ చేయాలని ఎల్లిపాయలు ఒలుచుకున్నారని.. అదేమైనా తప్పా? అని సీతక్క ప్రశ్నించారు. ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తే మహిళలు తిరుగుబోతులు అనేలా కొంతమంది యూట్యూబ్ చానెళ్లలో దుష్ప్రచారం చేస్తున్నారని మంచి చెడు అనేది వ్యక్తిగత ప్రవర్తన ఆధారంగా ఉంటుందని మండిపడ్డారు.

‘మార్పు’ స్పెషల్ డ్రైవ్

మహిళ భద్రత పెద్ద సవాలుగా మారిందని బయటకు వెళ్లిన మహిళ సురక్షితంగా ఇంటికి చేరుతుందనే నమ్మ కం లేకుండా పోయిందని మంత్రి సీతక్క ఆందోళన వ్యక్తం చేశారు. కోల్‌కతాలో వైద్య విద్యార్థినిపై జరిగిన హత్యాచారం ఘటనను గుర్తు చేశారు. మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడినందుకు మన రాష్ట్రంలోనూ రెండు మూడు ఎన్ కౌంటర్లు జరిగాయని అయినా మార్పు రాలేకపోయిందన్నారు. అందువల్ల మహిళలను గౌరవించడంపై మన ఇంటి నుంచే, తరగతి గది నుంచే అవగాహన కల్పించాల్సిన బాధ్యత స్త్రీనిధిలో సభ్యులుగా ఉన్న 64 లక్షల మంది సభ్యులపై ఉందన్నారు. సమాజంలో ఆర్థిక భద్రతతో పాటు సామాజిక రక్షణ అవసరం అని అందువల్ల ‘మార్పు’ అనే పేరుతో ఒక స్పెషల్ డ్రైవ్ ను ప్రవేశపెట్టబోతున్నామని చెప్పారు. దీని ద్వారా మహిళల రక్షణపై అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. స్త్రీనిధి అంటే మహిళల ఆర్థిక భద్రత అని, సమాజం సంతోషంగా ఉండాలంటే మహిళల ఆర్థిక ప్రగతి అవసరమని సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన అని తెలిపారు. అందువల్లే కోటి మంది మహిళలను లక్షాధికారులను చేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నారన్నారు. స్త్రీనిధి సభ్యులు చేసే ఉత్పత్తులను విక్రయించుకునేందుకు శిల్పారామంలో మార్కెటింగ్ కోసం స్టాల్స్ ఏర్పాటు, అమ్మ ఆదర్శ పాఠశాలలు, స్కూల్స్ యూనిఫామ్స్ బాధ్యత మహిళా సంఘాలకు ఇచ్చిందని సీతక్క గుర్తు చేశారు.

యోగికి ఎమ్మెల్యే నాయిని నివాళి

హన్మకొండ, అక్షరదర్బార్ : ఇటీవల మరణించిన పాత్రికేయుడు గొట్టిముక్కల యుగేందర్ రెడ్డి (యోగి), ఆయన కుమార్తె ఆద్యరెడ్డికి వరంగల్ పశ్చిమ ఎమ్మె ల్యే నాయిని రాజేందర్ రెడ్డి నివాళులర్పించారు. బుధవారం హనుమకొండ ప్రెస్ క్లబ్ లో చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్దాంజలి ఘటించారు. ఎంతో అన్యోన్యంగా ఉంటూ, పాత్రికేయ వృత్తిలో ఉత్తమ ప్రతిభ కనబర్చే యోగి అకాల మరణం చాలా బాధాకరం అన్నారు. భవిష్యత్‌లో యోగి కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారపు సదయ్య, జర్నలిస్టులు ఉన్నారు.